భారతదేశ పరిస్థితుల గురించి చైనా నాయకుల తప్పు అవగాహన

అక్టోబరు 27 వ తేదీన పెకింగ్ పీపుల్సు డైలీ వ్రాసిన వ్యాసంపై నిశిత విమర్శ

భారత-చైనా సరిహద్దు సమస్య శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి నెహ్రూ సిద్ధాంతం గురించి మరి కొంత వివరణ" అన్న పేరిట "తమ సంపాదకవర్గ వ్యాసం" వ్రాసిన వ్యాసాన్ని పెకింగ్ పీపుల్సు డైలీ అక్టోబరు 27 వ తేదీన ప్రకటించింది. భారత - చైనా సరిహద్దు సమస్య మూల కారణాలను, స్వభావాన్ని ఈ వ్యాసం వివరించుతుందనీ, నెహ్రూ సిద్ధాంతం గురించిన అపలు విశాన్ని చైనా పెడుతుందనీ పెకింగ్ పీపుల్స్ డైలీ ఇందులో తెలియజేసింది.

ప్రపంచంలో యుద్ధ చైనా పక్షమే, ఏమృష్టపాత్ర వ్యక్తియిసాపరే యీ వ్యాసం రాసినదే అతనికి తప్పక ఈ ప్రశ్న ఎదురౌతుంది. ఈ సంఘర్షణ మూల కారణాన్ని ఈ వ్యాసంలో వివరించి పద్ధతిగా చైనా నాయకులు ఈ సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించగలరా? శాంతియుతంగా ఈ వివాదాన్ని పరిష్కరించుకుంటూ మరి ఇంతవరకు చైనా నాయకులు చెబుతూ వచ్చారు కదా? ఈ పరిస్థితిలో ఆ విధంగా వారు చేయగలరా?

పీపుల్సు డైలీ వ్యాసం చిత్రించిన విధంగా క్రూరస్వభావం గల భారతదేశ ప్రభుత్వంతో, ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు శాంతియుత పరిష్కారం కుదుర్చుకోవటానికి ఎటువంటి పొవకాశము లేదుకదా!

చైనా నాయకుల ఆలోచనా విధానం ఎట్లావుందో పెకింగ్ పీపుల్సు డైలీ ప్రతిబింబించుతూంది. ఇటువంటి ఆలోచనా విధానంగల చైనా నాయకులు భారతదేశంతో సరిహద్దు సంఘర్షణను ఉధృతం చేయడం తప్పనిసరి అనీ, శాంతియుత పరిష్కారానికి అవకాశం ఉందని చెప్పడం నిమ్నలకునీ తెలిపి ఉంటే అది వారి నిజాయితీకి తార్కాణంగా ఉండేది.

పంచ్రతిపాదనల ద్వారా శాంతియుత పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ సంసిద్ధంగానే ఉన్నామని ఒక నెపం, అదే సమయంలో నెహ్రూ "మూల సిద్ధాంతం" లేదా ఈ సంఘర్షణ ఉధృతం చేయడం తప్పనిసరి అని ప్రపంచానికి రుజువు చేయబూనడం ద్వారా చైనా పునఃతన ద్విముఖవైఖరి చైనా తదులలోనూ.

హద్దు, పద్దూలేని అహంభావం

భారతదేశ పరిస్థితుల గురించి చైనా అవగాహనలో సిద్ధాంతపరిజ్ఞానము, ఆచరణ దృష్టియూ ఉన్న ప్రాథమిక మిథ్యా హేతువుల గురించి, చర్చించడానికి ఇక్కడ ఉద్దేశించలేదు. విజయవాడలో 1961 ఏప్రిల్ లో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఈ విషయాన్ని విశ్వసనీయంగా తేల్చివేసింది. ఇటీవల పార్టీ జాతీయ సమితి ఆమోదించిన తీర్మానం ఈ విషయాన్నే నిక్కచ్చిగా రుజువుచ్చాటించింది. మార్క్సిజం లెనినిజంలో వ్యుత్పత్తి కాపాడటంలో తీవ్ర సంకటం హక్కుకు గుత్తకు పుచ్చుకున్న చైనా నాయకులు, తమకు అంతర్జాతీయ అంతరంగిక విషయాలలో, ముఖ్యంగా భారతదేశ అంతరంగిక విషయాలలో జోక్యం కల్గించుకునే ఉద్దేశం లేదని విచిత్రంగా వాదిస్తూనే భారత-చైనా సరిహద్దు సమస్య శాంతియుతంగా పరిష్కరించబడాలంటే మన ఉత్తర పరిహద్దులో శాంతి నీర్వడాలంటే నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోయాలని ఈ వ్యాసం ద్వారా బాహాటంగా భారత ప్రజలకు పిలుపు యిచ్చేస్తారు. అదే సమయంలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుతనాయకత్వాన్ని తదిరించుకోండని కార్యకర్తలకు పిలుపు యిస్తారు! భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు "మార్క్సిస్టు - లెనినిస్టులమని కనుంత తాముగా పిలుచుకొనే పాపం" అని ఈ వ్యాసములో పేర్కొన్నారు. ఈయన "భారత ప్రజల ప్రయోజనాలకు తిలోదకాలిచ్చాడనీ, మార్క్సిస్టు లెనినిస్టుమాత్రులకూ, కార్మిక వర్గ అంతర్జాతీయతకు కూడా పీర్పు తదలుతున్నాడనీ ఆరోపణ చేశారు.

ఇతర దేశాల అంతరంగిక విషయాలలోను, ఇతర కమ్యూనిస్టుపార్టీల అంతరంగిక విషయాలలోను జోక్యం ఇంకా ఏ విధంగా కొనసాగుతూందో సహజంగా మనకు తెలుసుకోవాలని ఉంటుంది.

పీపుల్సు డైలీ దాబు దర్పాలతో వ్రాసిన ఈ వ్యాసంలో కొన్ని భాగాలను విడుదల యిస్తున్నాము. ఇవి ఎంత అసందర్భంగానూ, సత్యానికి ఎంతదూరంగానూ ఉన్నవో గమనించవచ్చు:

నెహ్రూ "సిద్ధాంతాన్ని" బట్టబయలు చేస్తున్నామని కన్నింపుతూ ఈ వ్యాసంలో, నెహ్రూ వ్రాసిన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' అన్న గ్రంథం నుండి ఒక భాగాన్ని ఉదహరించారు. భారతదేశానికి అటుయిటూ హిందూ మహాసముద్రం దరిని ఉన్న దేశాల ప్రాంతీయ ఏకీకరణ సుదూర భవిష్యత్తులో సాధ్యమే అవకాశం ఉందని ఈ గ్రంథంలో చెప్పిన విషయాన్ని పురస్కరించుకొని భారతదేశం ఈ ప్రాంతంలో చాలా ప్రధానపాత్ర వహించడం తప్పనిసరి" అని ఈ వ్యాసంలో వ్రాశారు. నెహ్రూ గ్రంథంలోని ఈ మాటలను పట్టుకొని స్వతంత్ర భారతదేశం లో భవిష్యత్తులో అవలంబించవలసిన విధాన ప్రకటనగా పేర్కొనడం స్వాతంత్ర్య స్వభావంపీటో చూడండి.

"స్వాతంత్ర్యం కోసం భారత ప్రజలు ఉద్యమం సాగించిన సందర్భంలో భారత బడా బూర్జువా వర్గంతోను, బడా భూస్వాముల వర్గంతోను బ్రిటిష్ పాలన పరిపాలకులు రాజీచేసుకుని తమ పరిపాలనాధికారాన్ని వారికి ధఖలు పరిచారు. బ్రిటిష్ సామ్రాజ్యవాద పరిపాలకులు ఆర్థిక ప్రయోజనాలను సమాలంగా నిష్పక్షపాతి ఏనాడో ప్రతిపాదించి. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంకూడా నిరాకరించింది.

కాలగమనాన్ని 12 ఏళ్ళు వెనక్కు తిప్పటం నిజంగా ఒక సమస్యలే. ఆకాశ హర్మ్యాలలోకూడున్న ఇట్టి వైనాపిద్ధాంతులే ఇట్టి సమర్థతకు తగుదురు. దీని నిప్పుడు భారత కమ్యూనిస్టు పార్టీ మీద రుద్దడానికి యత్నిస్తే ఏమీ లాభంలేదు. తమ వాదనను బలపరచుకోడానికి వారు ఏకపక్షమైన ఆసేక పటిల్ వాదనలను చేస్తున్నారు. ఆ విధంగానే పీ భారతదేశపు వాస్తవ పరిస్థితుల గురించి తమ పూర్తి అంధత్వాన్ని బయట పెట్టుకుంటున్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదం భారతదేశాన్ని కమీషన్ రాజకీయంగా వైనా విడదీయబడిన పరిస్థితిలోనికి, దేశాన్ని రెండుగా చీల్చివేసిన విషయాన్ని, తన సోదర సామ్రాజ్యవాద దేశమైన అమెరికాకు పాకిస్తాన్‌లో సురక్షితమైన స్థావరం ఏర్పరచిన విషయాన్ని పీపుల్సు డైలీ జబ్బగా వదలివేయడంలో విశేషం లేకపోలేదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు పెక్కుబడకుండా ఉన్నట్లయితే భారతదేశాన్ని ఎందుకు విభజించాలి? అన్న పరిణామాలను, సంఘటనలను వాటికి ఉండే వైరుధ్యాలన్నింటితో సహా పరిశీలించడంలో నిపుణుడైన చైనా నాయకత్వం ఈ విషయాన్ని గుర్తించడంలో ఎందుకు విఫలమైంది? బహుశా జాతీయ దురహంకారమే పూర్తిగా వీరు కళ్ళు కప్పబడిపోయినందునే పీపీ విధంగా అంధత్వానికి లోనయ్యారు కాబోలు! భారతదేశం విషయంలో తమ లక్ష్యాలను నెరవేర్చుకోడానికి సామ్రాజ్యవాద సామ్రాజ్యవాద సైనిక కూటములలో చేరిన దేశంతో, పాకిస్తాన్‌తో భారత దేశానికి వ్యతిరేకంగా చేతులు కలపడానికి చైనా నాయకులు యత్నిస్తున్నారు. రాజకీయ సిద్ధాంతాల గురించి తెలియకపోవడం వ్యాఖ్యానాలు చేసిన ఈ వ్యాసంలో ఆఖరుకు పాకిస్తాన్ చేసు ఎత్తడం కూడా మానివేశారు!

రంగు అద్దాలతో చూస్తే

పీపుల్సుడైలీ వ్యాసంలో చేయబడిన వాదన ప్రకారం భారతదేశానికి వచ్చిన స్వాతంత్ర్యం విలువ ఎట్టిదైనప్పటికీ అది నెహ్రూలో తీసుకొనివచ్చిన పరివర్తన యివడ!

"భారతదేశ స్వాతంత్ర్యం ప్రకటించబడిన తరువాత భారత జాతీయ బూర్జువా ప్రయోజనాలకు ఒకప్పుడు ప్రాతినిధ్యం వహించిన నెహ్రూ, దేశంలోను, బయటా వర్గపోరాటం తీవ్రమవుతున్న కొలదీ భారత బడా బూర్జువా వర్గానికీ, బడా భూస్వామ్యవర్గానికి నమ్మిన ప్రతినిధిగా తయారయ్యాడు. సామ్రాజ్యవాద

అబల!

రచన: స్వర్ణశ్రీ

మగపాత్ర లేని నాటిక

పాత్రలు

జయమ్మ :	వితంతువు	వయసు	35
సూరమ్మ :	ముత్తయిదువ	,,	45
సుగుణ :	జయమ్మ సవతికూతురు	,,	20
మల్లిక :	జయమ్మ కూతురు	,,	18
మంజు :	జయమ్మ రెండోకూతురు	,,	8
సుజాత :	మల్లిక స్నేహితురాలు	,,	18

(జయమ్మ ఇల్లు. ఒకప్రక్క వెంచి, మరోప్రక్క టేబులు, దాని ముందు కుర్చీ వుంటాయి. టేబులు పై ఒకటి రెండు పత్రికలు, అద్దం, అలంకరణ సామాన్లు వుంటాయి. తెర లేవగానే మంజు కుర్చీలో కూర్చుని పాఠం చదువుకొంటూవుంటుంది. పొరిటి సూరమ్మ ప్రవేశిస్తుంది.)

సూర: ఏమే మంజూ! మీ అమ్మ ఇంట్లో వుందా?

మంజు: లేదు. పక్కింటి పిన్నిగారింటికి వెళ్ళింది.

సూర: (చెవిదగ్గర చెయ్యి పెట్టి) మొక్కలకు నీళ్లు పోస్తోందా?

మంజు: (గట్టిగా) కాదు. పక్కింటికి వెళ్ళింది.

సూర: ఎందుకూ?

మంజు: ఊరి చెవిటి దానికన్నీ గావాలి. (గట్టిగా) నాకు తెలీదు.

సూర: మూకుడు కోసమా?

మంజు: నీ మొహంకోసం.

సూర: ఏమిటే నోట్లో గొణుక్కుంటున్నావ్?

మంజు: పాఠం చదువుకొంటున్నాను.

సూర: పాటలు పాడుతున్నావా?

మంజు: (గట్టిగా) కాదు. పాఠం చదువుకొంటున్నాను. (పుస్తకం చూపిస్తుంది.)

సూర: అహాఁ! ఎన్నోక్లాసు చదువుతున్నావ్?

మంజు: అయిదో క్లాసు.

సూర: ఆఁ! పదోక్లాసా? చూస్తే ప్రేలు కణిపెడు లేవు. అప్పుడే పదోక్లాసులో కెళ్ళావుటే? ఏ మొగుడొస్తాడో గాని వాడి ఖర్మం పట్టిస్తావే కొంటి పిల్లా!

మంజు: ఛీ! అత్తయ్యా!

(జయమ్మ ప్రవేశం)

జయ: పెళ్ళి పెళ్ళి ఎప్పుడొచ్చావు సూరమ్మొదినా!

సూర: పెళ్ళా! బ్రహ్మాండంగా జరిగింది జయమ్మొదినా? మా సుందరరామయ్య అల్లుడికి పదిలేలు కట్నమిచ్చాడు. (మంజు బయటికి వెళ్తుంది).

జయ: పిల్లాడు బాగుంటాడా?

సూర: మెట్ల కాన్నా? ఎవరికి?

జయ: అబ్బే! (గట్టిగా) పెళ్ళికొడుకు అందంగా వుంటాడా?

సూర: అందం కొయక్కు తింటా మేమిటి జయమ్మొదినా? నల్లగా గోపాలక్ష్ముడిలాగ వుంటాడు. కొంచెం కాలుసాట్టు. అయితే ఏం; ఇరవై ఎకరాల పొలముంది.

జయ: ఆస్తుంటేసూత్రం అందం అందం చూడక్కర్లేదూ? సరిలే మన కెందుకు? పెళ్ళి ఏ పేదీలేకుండా జరిగిందా?

సూర: పేదీకోసమంటావా? నిజమే నమ్మ ఒదినా? పెళ్లికొడుకు అప్పగారట తనకు లాంచనాలు సరిగా జరగలేదని ఒటే అల్లరీ అగమానూ.

జయ: పెళ్ళిన్న తర్వాత అల్లరి లేకుండా వుండదులే!

సూర: చిల్లరంటా వేమిటి?

జయ: అబ్బ! ఈవిడతో మాట్లాడాలంటే గొంతుకు జేత కసరత్తు చేయించాలి; (గట్టిగా) చెవులు బాగా వినపడటాన్కి ఏవో మిషనులూన్నాయట. అలాంటి దొకటి కొనుక్కోరాదూ?

సూర: చాల్లేదమ్మా ఒదినా? మిషన్లూ పాడూనూ, ఇన్నాళ్లూ మిషనుంటేనే బ్రతుగ్గలిగానా? ఇప్పుడు లేకపోయినంత మాత్రాన నలుగురిలో తిరగలేకపోతానా? నన్నుచూస్తే నీకూ వళిగోళంగా కేవుంది.

జయ: సరేలే! కూర్చో వదినా! అన్నం వార్చి కూర పొయ్యిమీద పెయ్యాలి.

సూర: పెయ్యా! పెళ్ళిలో అంద్నోళ్ళేతి మట్టిగల్లా నుంచేశారనుకో!

జయ: అబ్బ! దీనిచేముసు దేము దెత్తుకళ్ళ! వాగలేక నోరు నొప్పెడుతోంది. (గట్టిగా) కాదోదినా! కూర వండాలి.

సూర: ఇంకా వంట కాలేదేమిటి! బలే పద! అక్కడే కూర్చుని మాట్లాడుకుందాం!

(ఇద్దరూ లోనికి వెళతారు)

(బయటినుంచి సుజాత, మల్లిక ప్రవేశిస్తారు.)

సుజా: చిత్రంగా వుంది మల్లీ! కాలేజీ డిబేట్సులో చురుగ్గా అనాగరికమని తీర్మానం దంచిన రమణారావు ఇరవైవేల కట్నాని కాశించి ఒక అవిటిపిల్లనుపెళ్ళాడటానికిసిద్ధపడ్డాడంటే.

మల్లి: ఈ మగాళ్ళంతా ఇంతేనే సుజా! వట్టి వాక్సూరత్వంతప్ప ఆచరణలో కాలేటప్పటికి ఇట్లుగారిపోతారు. పైగా తాము చేసిన తప్పుపని సమర్థించుకోడానికి ఎన్నో కుంటి సాకులు చెప్తారు. ఆ రమణారావు అడుగు ఏం చెప్తాడో? తాను కట్నం కోసం ఆ చదువులేని కుంటి పిల్లను చేసుకోలేదనీ, అంగవైకల్యం గల స్త్రీని వుద్ధరించడానికే స్వార్థత్యాగం చేశానని భోజనానికి వేళయింది.

(సూరమ్మ వెళ్లిపోతుంది. మంజు పరుగుపరుగున వస్తుంది.)

మంజు: చిన్నక్కా! చిన్నక్కా! పెద్దక్కయ్యని బావగొట్టి బయటికి గెంటేశాడు. అక్క ఏడుస్తూ వస్తోంది. (జయమ్మ లోపలనుంచి కంగారుగా వస్తుంది.)

జయ: ఏమిటే మంజూ! ఏం జరిగింది?

(సుగుణ ఏడుస్తూ వచ్చి "అమ్మా" అంటూ జయమ్మను కౌగలించుకొంటుంది)

జయ: ఏమిటమ్మా సుగుణా? ఏమైంది?

మల్లి: ఏముంది? పెళ్ళివాడు తన కిస్తానన్న కట్నం తెచ్చియివ్వని బావ దౌర్జన్యం చేసి వుంటాడు.

సుగుణ: రోజూ నాదొక చిత్రవధయిపోయింది. అయినా ఆడదాని బ్రతుకింతేనని అలవాటుపడిపోయాను. కాని ఈరోజున ఆయన బాగా త్రాగి వచ్చాడు. దానికితోడు మా అత్తయ్య ఆయనకు బాగా పురిక్కొలిపింది. దాంతో ఆయన రుచిపోయి నన్ను ఒక్క హూనమయ్యేలాగ కొట్టేశాయి. తన కివ్వాల్సిన అయిదువేలూ పాయలకట్నం తెస్తేనే గుమ్మమెక్కమని బయటికి గెంటేశారు. నేనెంత మొత్తుకున్నా తలుపు తియ్యలేదు. అమ్మా! నాపాలిట కాయిల్లు నరక కూపమైపోయింది.

జయ: నేనేం చెయ్యను తల్లీ! నీ కట్నంకోసం కూడబెట్టిన డబ్బు మీ నాన్న జబ్బుకే ఖర్చయిపోయింది. కడకు ఆయనాదక్కాలేదు. పోనీ కుంటో సెంటో అమ్మి నీబాధ కడతేరుద్దామా అంటే అప్పటికే మల్లిక చదువు గురించి బోలెడు అప్పు పెరిగింది. దాని చదువు ముగిసే నాటికి వున్న కొండ్ర మిగులుతుందనే ఆశాలేదు. పోతే మంజుభవిష్యత్తు అయోమయంగానే వుంది. నేను నీకు సవతి తల్లివే అయినా నిన్ను కన్నబిడ్డలా పెంచానమ్మా! నీమరదళ్లకు గుండెలు తరుక్కుపోతున్నాయి. కాని ఈ పరిస్థితుల్లో నేనేం చెయ్యగలను?

మల్లి, ఊళ్లో సంబంధమైతే మంచీ చెడూ చూసుకోడానికి వీలుగా వుంటుం కాని వుండాలి తల్లీ!

మల్లి: అమ్మా! నీకు కోపంరాకుండా వుంటే నేనో మాట చెబుతాను.

జయ: నాకు కోపమెందుకే? చెప్పు ఏమిటో?

మల్లి: మన ఇంట్లోవున్న బంగారమంతా అమ్మేస్తేఅయిదువేలం రాకపోవు. బంగారం ఇంట్లో వుంచుకున్నందువల్ల ఒరిగేదేమీ లేదు. కాని దానివల్ల అక్కయ్య కష్టాలు గట్టెక్కుతాయి.

జయ: చాల్లే కోడలుయ్! మరా సొమ్ము నువ్వే ఇచ్చావ్? పూర్వం నుంచీ వుంటున్న బంగారాన్ని అమ్మి ఇల్లు గుల్ల చేయమన్నావా, నీ చదువుకోసం డబ్బు ఎంతవసరమైనా బంగారం మెడకు అమ్మలేదనుకున్నావ్?

సుగు: అయితే నా బ్రతుకిలా కార్చిచ్చులా దహించుకపోవలసిందేనా అమ్మా?

జయ: ఎవరికర్మకు ఎవరు భాధ్యులు తల్లీ!

మల్లి: కర్మంటూ మన ధర్మాన్ని మరిచిపోవడం మంచిదికాదమ్మా!

జయ: మల్లికా! మతిపోయిందా? వెర్రి సుగుణా! ఎంత కొట్టుకొన్నా, తిట్టుకొన్నా అతడు నీ మొగుడు కాకపోడు. నీవతడి పెళ్ళానివి కాకపోవు. మొగుడు కొట్టినంతమాత్రాన పుట్టింట్లో తిష్ఠవేయడం ఆడదాని లక్షణం కాదు. ఇది నీవంటే కిట్టక సవతితల్లి బుద్ధితో నూరిపోయడం కాదు. స్త్రీ జాతి ధర్మాన్ని చెబుతున్నాను. కట్నం సమస్య కాలం గడిచేకొద్దీ అదే రూపుమాసిపోతుంది. వెళ్లు. వెళ్ళి నీమొగుణ్ణి మంచిచేసుకో!

మల్లి: అమ్మా! కష్టం లో వున్న కూతుర్ని సమాధానాయించే పద్ధతి యిదా కాదమ్మా! ఆవతల పసుతుల్నుండెన భర్త ఆడదాని మనసు తెలుసుకోకుండా అత్యాచారం చేస్తుంటే, మళ్ళీ ఆ చెరసాలలోకే అక్కయ్యను పంపించడం అధర్మమమ్మా!

సుగు: మల్లికా! నా గురించి నీవేమి బాధపడకు. చెడిపోయిన నా బ్రతుకు ఇక బాగుపడదు. నా స్థానా మెక్కడో నేను నిర్ణయించుకొన్నాను. అమ్మా!

పరన

— వీరిశెట్టి అచ్యుతరావు

దని ఆ రాక్షసుణ్ణి అక్కయ్యకు కట్టబెట్టి దానినొంటుకోశాడు నాన్న!

జయ: తప్పమ్మా! అలా అనకు. దాని సుఖంకోసే చేశాడు. కాని దాని రాతిలా తిరగబడినప్పుడు ఎవరేం చేయగలరు?

మల్లి: ఇన్ని అనరాలకు మూలమైన నా చదువు ముగిస్తానమ్మా! ఎంత చదువుకొన్నా ఆడదాని స్థానం వంటింట్లోనేనా? ఏది ఏమైనా ఆకట్నం డబ్బు బావమొగాన విసిరిపెట్టి అక్కయ్య కాపురం నిలబెట్టాలి.

జయ: తెలివితక్కువగా మాట్లాడకు మల్లికా! చదువు శున్యలాఅపి వస్తోంది దిక్కుతానంటావా?

జయ: మరి అక్కయ్య బానలుతీసే మార్గమేమిటి?

జయ: అన్ని మార్గాలూ ఆ భగవంతుడే నిర్ణయిస్తాడు.

సుగు: (మితిమీరిన దుఃఖంతో) అమ్మా! కట్నండబ్బు లేకుండా నేనాయింట్లో అడుగు పెట్టలేనమ్మా!

జయ: సుగుణా! బయిస్తిరంతా నువ్వు కళ్ళారా చూస్తున్నావు కదా? ఇన్ని చిక్కుల్లోవున్న నేను అంతకన్నా ఎక్కడనుంచి తెచ్చివ్వగలను!

సుగు: అవును. నువ్వేమీ చెయ్యలేవు కానీనా కాయింట్లోనానంలేదూ? డబ్బు లేకుండా ఇంటికొస్తే పచ్చిన కుక్క నీడ్చినట్లు బయటికీడ్చేస్తానని ఆయన నిష్కర్షగా చెప్పాడు.

మల్లి: ఛీ! ఛీ! ఏం మనుషులు? పెళ్ళానికీ, కట్నండబ్బుకీ ముడిపెట్టి సంసార సుఖానికి దూరమై, ఇంటిని అశాంతి నిలయంగా చేసుకొని వాళ్లు బావుకొని అఘోరించే దేమిటి?

సుగు: అమ్మా! నేనా యమకూపంలోనికి పోలేను. నాకు మొగుడూరద్దు. మొద్దులూ వద్దు. కలో, గంజో తాగుతూ ఇక్కడే పడివుంటాను.

జయ: తప్పు సుగుణా! అలాంటి మాటలనకు ఆడదానికి అత్తవారిల్లే కడుణ్యం. భర్త ఎంత దుర్మార్గుడైనా సతికి పతియేగతి. ఆడది ఎన్నిఅగచాట్లుపడ్డా అత్తవారిల్లే అంటిపెట్టుకొని వుండాలి తల్లీ!

మల్లి: అమ్మా! నీకు కోపంరాకుండా వుంటే నేనో మాట చెబుతాను.

జయ: నాకు కోపమెందుకే? చెప్పు ఏమిటో?

మల్లి: మన ఇంట్లోవున్న బంగారమంతా అమ్మేస్తేఅయిదువేలం రాకపోవు. బంగారం ఇంట్లో వుంచుకున్నందువల్ల ఒరిగేదేమీ లేదు. కాని దానివల్ల అక్కయ్య కష్టాలు గట్టెక్కుతాయి.

జయ: చాల్లే కోడలుయ్! మరా సొమ్ము నువ్వే ఇచ్చావ్? పూర్వం నుంచీ వుంటున్న బంగారాన్ని అమ్మి ఇల్లు గుల్ల చేయమన్నావా, నీ చదువుకోసం డబ్బు ఎంతవసరమైనా బంగారం మెడకు అమ్మలేదనుకున్నావ్?

సుగు: అయితే నా బ్రతుకిలా కార్చిచ్చులా దహించుకపోవలసిందేనా అమ్మా?

జయ: ఎవరికర్మకు ఎవరు భాధ్యులు తల్లీ!

మల్లి: కర్మంటూ మన ధర్మాన్ని మరిచిపోవడం మంచిదికాదమ్మా!

జయ: మల్లికా! మతిపోయిందా? వెర్రి సుగుణా! ఎంత కొట్టుకొన్నా, తిట్టుకొన్నా అతడు నీ మొగుడు కాకపోడు. నీవతడి పెళ్ళానివి కాకపోవు. మొగుడు కొట్టినంతమాత్రాన పుట్టింట్లో తిష్ఠవేయడం ఆడదాని లక్షణం కాదు. ఇది నీవంటే కిట్టక సవతితల్లి బుద్ధితో నూరిపోయడం కాదు. స్త్రీ జాతి ధర్మాన్ని చెబుతున్నాను. కట్నం సమస్య కాలం గడిచేకొద్దీ అదే రూపుమాసిపోతుంది. వెళ్లు. వెళ్ళి నీమొగుణ్ణి మంచిచేసుకో!

మల్లి: అమ్మా! కష్టం లో వున్న కూతుర్ని సమాధానాయించే పద్ధతి యిదా కాదమ్మా! ఆవతల పసుతుల్నుండెన భర్త ఆడదాని మనసు తెలుసుకోకుండా అత్యాచారం చేస్తుంటే, మళ్ళీ ఆ చెరసాలలోకే అక్కయ్యను పంపించడం అధర్మమమ్మా!

సుగు: మల్లికా! నా గురించి నీవేమి బాధపడకు. చెడిపోయిన నా బ్రతుకు ఇక బాగుపడదు. నా స్థానా మెక్కడో నేను నిర్ణయించుకొన్నాను. అమ్మా!

(సుగుణ వెళిపోతుంది)

మల్లి: ఎంత కఠిన హృదయమమ్మా నీది? కష్టంలో కుమిలి పోతున్న దానికి ధైర్యం చెప్పకుండా బయటికి గెంటావు. నీది గుండా? రాతిబండా?

జయ: నోరుముయ్యవే పిచ్చిముండా! పున్న లాడ్డ లొసుగు అంతా దాని ముఖాన తగుల బెట్టితే ఇంక మీకేం మిగులుతుంది?

మల్లి: మాకు మిగల్చడం కోసం అక్కయ్యను అగచాట్ల పాలు చెయ్యడలచావన్న మాట! ఆమె నీ స్వంతి కూతురైతే ఇలా చేసేదానివేనా?

జయ: అవును! పరాయిపిల్లకోసం బొనపడి నాకొంప ఖాళీ చేసుకోలేను.

మల్లి: ఎంత స్వార్థం? అక్కయ్య నీకు పరాయిది కావచ్చు. గాని నాకు పరాయిదిగాదు. మేముద్దరం ఒకే తండ్రి బిడ్డలం. ఆమె సౌఖ్యంకోసం నేనెంతైనా త్యాగమైనా చేయగలను.

జయ: మల్లికా! (సూరమ్మ పరుగెత్తుకుంటూవచ్చింది.)

సూర: అమ్మో! జయమ్మొదినా! సుగుణ గోదావరిలో దూకిందట. ఎంత బాధాచ్చి పడిందమ్మా తల్లీ!

జయ: ఆఁ గోదావరిలో దూకిందా?

మల్లి: (కుదట కంఠంతో) అవును! అంతకంటె ఆమెకేం దారివుంది? అటు భర్తతోనూ సుఖంలేక ఇటు పుట్టింటిలోనూ స్థానంలేని అబల అంతకంటె ఏం చేయగలదు? ఇప్పుడు నీకు శుభ్రం వల్ల బడ్డాయా అమ్మా? మీరు, మీరూ ఎవరూ ఇంక ఆమెగురించి విచారించక్కరలేదు.

సూర: అమ్మో! అదేమిటమ్మా! అవలిల కొంపముంచుకుంటే అలా చూస్తూ నిలబడ్డారేమిటి?

జయ: (ఒక్కసారిగా కరిగిపోయి) అమ్మా! సుగుణా! ఎంతపని చేశావు తల్లీ! (అంటూ బయటికి పరుగెడుతుంది. ఆమె వెనుక మల్లికా సూరమ్మ వెళతారు.)

'నూతన మిధునం'

— ఎస్. రత్నాకర్ (నిజామాబాద్)

కథానిక:

బ్రతుకు బాటలో

రచన: శ్రీ వి. రాజారావు

తెల్లవారింది - నాకేమిటి? లోకాని కంతటికి తెల్లవారింది. అయి నా మన బ్రతుక్కి తెలవారలేదు. ఛ్ఛ!...ఇంకా చికటిగానే ఉంది. నా బ్రతుకు" - ఇలా తలపోస్తున్నాడోక గుమాస్తా ఇంటి ముంగిట కూర్చుని.

కాలకృత్యాలు ముగించుకుని భార్యా మణి చేతికందించిన మిరియాల కషాయం లాంటి కాఫీ అందుకున్నాడు గుమస్తా పంతులుగారు. అదికాస్తతాగి ఆగళా సుడు దానిలో మళ్ళీ పిల్లలకి కొంత వాటాగా ఇచ్చేశాడు.

తన జీవితం అరిగిపోయిన్లే తనకున్న జోడుకూడా అరిగిపోయింది. పాపం! నాతో (అంటే) జీవితంలో కొంత భాగం పంచుకుంటే జోడు - అనుకుంటూ జోడులో కాలుదూర్చి ముసలి గోడుగు తీసుకొని బయలుదేరబోయాడు ఆఫీసు కాదు - కాదు. చిత్రగుప్తుడికంటి చిట్టా అవర్జాలు మాడడానికి -

అంతలో అరడజనుమంది పిల్లలు చుట్టూ మూగారు. "నాన్నా! పెన్ను కావాలి. మేస్టారు కొనుక్కోమన్నారు" అన్నాడు పెద్దవాడు. రెండోవాడు వ్రాసుకోవడానికి పుస్తకాలు కావాలన్నాడు. మూడోవాడు 4 వ తరగతి పుస్తకం కొనమన్నారు పంతులుగారు అన్నాడు - ఇంక మొదటి కూతురు గుర్రిబ్బన్లు కావాలంది - రెండో కూతురు పెన్సిలూ, పుస్తకాలూ కావాలంది. మూడో కూతురు వచ్చీ రాని మాటలతో లాన్నా! లాన్నా? మలి... మలి... లాకు - బితికతులు లేవూ..." అంటూ గారం చేసింది.

పెద్దవారి సమస్యలు పెద్దవారికి - చిన్న వారి సమస్యలు చిన్నవారికి ఉండనే ఉంటాయి. చిన్న వారి సమస్యలు పెద్దవారు తీరుస్తారు - పెద్దవారి సమస్య మరి ఎవరు తీరుస్తారు?- ఏమో - లేసు వేసుకున్న ప్రశ్నకి తనే సమాధానం దొరకకపోవడంతోనూ, పిల్లలకి సర్దిచెప్పి ఆనక తెస్తానని నమ్మించి ఆఫీసుకి బయలుదేరబోయా -

"ఏమేవ్! జాగర్త ఇల్లు; పిల్లల్ని వేగిరం బడికి పంప" పని ఒక గావుకేక వేసి బయటపడ్డాడు పంతులుగారు -

ఇంక ఈ లోకంలోపడ్డ పంతులు గారికి ఇంటి సమస్యలు వదిలాయి కాస్సేపు అనుకొంటే బజారులో అప్పులాళ్ళ బాధ -

"అబ్బబ్బ! కాసేపు చల్లని గాలికూడ ఆఫీసుకు వెరుకూనయినా పీల్చుకోడానికివీలులేదుకదా! ఛ! ఛ! ఏం బ్రతుకు. పెళ్ళి చేసుకోడంటే ఎంత బాగుండును? అంతా అయిన తర్వాతా!" అనుకుంటూ బయలుదేరాడు.

"పోనీఅప్పులాళ్ళని తప్పించుకొని ఆఫీసుకు వెళదామన్నా ఆ ఆఫీసుకూడా మెయిన్‌రోడ్‌లో చేతగులబడింది కదా! ఛ్ఛ! ఏం చేస్తాం. పన భర్త. ఇప్పుడు వాళ్ళని తప్పించుకున్నా ఆ తర్వాత యింటికిమాత్రం రాకుండా ఉంటారా! ఏమైతే అదే అవుతుంది." అనుకొంటూ మెయిన్‌రోడ్ ఎక్కాడు పంతులుగారు.

అనుకున్నంతా అయింది. ఏమండోయ్, పంతులుగారూ! అంటూ శెట్టిగారు గట్టిగా పిలిచే శబ్దం (అంటే శరీర భారం వల్ల నన్నమాట) లేకపోయినా ఎలాగో అలాగ తన డబ్బు వస్తుందనే ఆశతో గాబోలు ఓపిక తెచ్చుకొని ఒకటికి రూడు సార్లు కేకేశాడు. ఇంక వాడి దృష్టి పథంలోంచితప్పించుకోవడం కల్ల అని తెలిసినపంతులుగారు చేసేది లేక పెట్టిదగ్గరికి బయల్దేరాడు. పంతులుగారూ! మీరకో నుంచి వారని ఆశ అనుకొని అప్పిస్తుంటే ఇప్పటికి కాని తీరలేదు కదా! పైగా ముఖం కూడా చాటేసుకున్నారే. బలేవారండి! ఇలా అయితే మేం రెండు రోజులల్లో చిప్పా కర్రా చేతబట్టుకోవాలండి - అని ధాటీగా అడిగేశాడు.

అప్పటికదాకా మాట్లాడిన కారణంగా శెట్టిగారికి ఆయాసంవచ్చి ఆపు చేశాడు.

అమ్మయ్య, శెట్టిగారి దుర్మార్గపుమాటల్లాంటి వారికి శెట్టిగారి స్తోత్రపాఠానికి ఈ విధంగానైనా కొంత విరామ లభిస్తుంది. గదా అనుకొని - కర్తవ్యం జ్ఞాపకంవచ్చి "అదేమిటి శెట్టిగారూ! మీరు మాకు చేతి చెప్పాలా! ఈ మధ్య కొంచెం ఇబ్బందిగా ఉండి సర్దుబాటు కాలేదు. రెండు మూడు రోజుల్లో పట్టేస్తా"నని చెప్పి జవాబుకోసమైనా ఎదురు చూడకుండా పంతులుగారు తరలిపోవని బయలుదేరబోతున్న నిటీ బస్సెక్కాడు.

ఎందుకంటే, ఈ కాస్త మార్గమధ్యంలో నన్ను అప్పులవాళ్ళ దెబ్బకు తగ్గించుకోవడానికి - ఆఖరుకు లేటవకుండా ఉండడానికి -

తెల్లి ఇంకా ఆశ్చర్యంగా బొమ్మలా చూస్తూ ఉండిపోయాడు - పంతులుగారి వింత ప్రవర్తనకి.

2

ఇవాళ ఒకటో తారీఖు. జీతాలు వచ్చేరోజు. అయినా పంతులు నిర్వీర్యంగానే బయల్దేరాడు ఆఫీసుకి. జీతం వస్తుందనే ధీంతోషం ఆ గుమస్తాలలో ఏకోశానా కనపడడంలేదు.

ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ కొండ గుటలవలె పేరుకొని వున్న పైళ్ళన్నీ మాడాలి. అలా నెల అంతా కష్టపడి చిట్టింపుకొని పైళ్ళన్నీ వ్రాస్తే, ముట్టి డెబ్బైఅయిదు రూపాయల జీతం.

దర్జాగా సూటూ, బూటూ, హేటూ వేసుకొని, హాయిగా ఫాన్ వేసుకొని కూర్చుని తన ఇష్టంవచ్చినప్పుడు పోయి, తన ఇష్టంవచ్చినప్పుడు పోయే ఉద్యోగికి నెలకు నాలుగువందల రూపాయల జీతం యెంత వ్యత్యాసం. ప్రభుత్వం ఉద్యోగుల యెడల యెంత పక్షపాతం చూపుతుంది - అని తలపోస్తూ ఆఫీసు మెట్లెక్కాడు పంతులుగారు.

తంబన్‌గా 10-30 అయింది. మళ్ళీ ఇదో గొడవ. తంబన్‌గా రాకపోతే ఆఫీసుగారి శాపనార్థాలకు, ఆయన నోటికి తాళం వేయడం కష్టం. ఆయన ఆరు గంటలు ఆలస్యంగా వచ్చినా అడిగేవాడే లేడు - కాని కింది ఉద్యోగులు కాస్త ఆలస్యంగా వచ్చినా సంజాయిషీ చెప్పుకోవాలట. "ఆహా? ఏమి న్యాయం? ఏమి న్యాయం!" అనుకుంటూ రిజిష్టర్‌లో ఒక సంతకం పారేసి లోపలికి పోయాడు.

ఇంక ఇక్కడనుంచి మళ్ళీ రాత్రి 8 గంటలవరకూ ఊపిరి సలపదు - అనుకొంటూ తన సీట్లోకి వెళ్ళి కూర్చున్నాడా గుమస్తా. అప్పటికే టేబుల్ పైన, చుట్టూరా పైళ్ళు గుట్టలు గుట్టలుగా పడి వున్నాయి. ఇంక వాటి మధ్య కూచుంటే ఎవరికి ఎవరొచ్చినా కనపడనంత ఎత్తుగా ఉన్నాయి ఆ పైళ్ళు టేబిల్ పేన.

ఇవన్నీ సాయంత్రానికల్లా పూర్తి చేయాలి. పైగా మధ్య మధ్య ఆఫీసుగారి పనులు చూడాలి సాయంత్రానికల్లా అవకపోతే రాత్రి ఇంటికి కూడా మోసుకెళ్ళాలి.

అబ్బ! ఈ ఇరవ ఉద్యోగాలు రాత్రి అయినా కాస్త విశ్రాంతి తీసుకో నివ్వటం లేదుకదా! ఛ్ఛ! ఏంచేస్తాం పొట్ట గడవడం కోసం' అనుకుంటూ పైళ్ళల్లో తలమునకలై రాసాడు.

మధ్యాన్నం 12 గంటలు మొదలు 12½ వరకూ కాస్త విశ్రాంతి కాఫీ త్రాగడానికి - కాని పంతులుగారికి ఆ కాఫీ ఖరుచుతప్పుతోంది మూడు రోజుల నుంచి. ఎందుకో ఆఫీసు తనను మూడు రోజుల నుంచి ఎంతో అప్యాయంగా చూసున్నాడు. ఎన్నడూ లేని ప్రేమ ఒలకబోస్తున్నాడు.

ఎందుకో మరి - తనవల్ల కావలసిన పని ఏవైనా ఉందేమో! అట్టి అంతటి పెద్ద ఆఫీసయికి ఈ గుమాస్తాతో పనేముంటుందిచెప్మా! అయినా తనేమి సహాయం చేయగలడు ఆయనకి. కాదు - కాదు-తను బాగాపనిచేయడం మూలాన తన జీతం పెంచివుండవచ్చు. అయ్యో బాబోయ్! ఈ ఆఫీసువంగా తన జీవితమైనా అంతం కావాలిగాని తన జీతం మాత్రం పెరగదు. ఇలా పోతున్నాయి పైళ్ళల్లో తలమున్కల పంతులుగారి ఆలోచనలు.

12 గంటలయింది. ఇతర గుమాస్తాలంతా బయటకు బయల్దేరారు కాఫీకి. అంతలో ఫ్యూనువచ్చి ఆఫీసుగారు రమ్మంటున్నారంటూ పంతులుగార్ని తీసుకెళ్ళాడు. ఉస్సా?...అంటూ బయల్దేరాడాయన ఆఫీసుగదిదగ్గరకు.

కూర్చోమని మరీ చూపించి ఫ్లాస్కులోని కాఫీ రెండుకప్పులలో పోసి ఒకటి ఆయన తీసుకొని ఒకటి తనకందించాడు ఆఫీసరు. ఫ్యూనుకు కనుసైగచేశాడు. అంటే అక్కడనుంచి నిష్క్రమించమని.

"కాఫీ బాగుందా?" అని అడిగాడు.

"ఓ! దానికేముండ భేషుగా ఉంటున్నాడు" పంతులు - బాగోకేదంటే ఎక్కడ తంతాడో అని.

"ఆఁ! అదిసరే. చూడండి! పంతులుగారూ! క్రిందటి 3 నెలల జమాఖర్చులకు ఇప్పుడున్న మొత్తానికి 5 వేలుపైగా కలిపి లెక్కలు సర్దుబాటు చేయండి. మరి...మర్చిపోయాసు. మీకు ఈ నెల నుంచి జీతం 175 రూపాయలనేనా! వెళ్లండి." పంతులుగారికి జీతంగురించి వినబడలేదుగాని ఆయనగారు 5 వేలు సర్దమనే టప్పటికి కళ్ళు తేలేశాడు. ఆలోచనలు పరి పరివిధాల పోయాయి.

'అబ్బ! ఎంత ధైర్యం! అయిదువేలు తన స్వంతానికే వాడుకున్నాడో లేక ఏంచేశాడో. 3 నెలల ఖర్చుల లెక్కలకు సరిదిద్దాలట. లంచంగా తన జీతం పెంచాడు. అందుకే గాబోలు యీ మూడుకోతుల నుంచి తన పైనగల ఆదరణకు ఇదే కారణం గాబోలు"

"ఎంత స్వార్థం?" అనుకున్నాడు పంతులుగారు.

మళ్ళీ ఇంకోరకం ఆలోచన. ఇవాళ నేను లెక్కలు సరిదిద్దితే రేపు గడ్డు మెంటుకు తెలిస్తే- అయ్యబాబోయ్! ఇంకేమైనా ఉందా! మధ్యన ఈయన తప్పుకొని నా పీకకు దడతాడు ఈ తతంగం. ఆ తర్వాత ఉద్యోగం పోయి — ఆలుబిడ్డలతో "ఆకలి - ఆకలి" అని అలమటించాలి. ఆకలి మాట జేముడెరుగు - ముందు నేను జైలు కటకటాలమధ్య (అంటే) శ్రీకృష్ణ జన్మస్థానం అలంకరించాలి - నేను బిమ్మదలయి వచ్చేవరకూ - మరి భార్యా పిల్లల గతి-

అబ్బ! నెలకు 100 రూపాయలు పైగా జీతం ఎక్కువగా వస్తుంది. అప్పులాళ్ళ బాధ తీరిపోతుంది - పైపిల్లల కోర్కెలూ తీర్చవచ్చు. పైగా అణగి ఉన్న తన కోర్కెలూ తీర్చుకోవచ్చు- పోయింపేయుంది కాస్త లక్కలు సరిదిద్దేస్తే సరిపోయే - తన చేతిలోని పక్కదా! ఆ తర్వాత ఆయన చూసుకుంటాడు గొడవలన్నీ.

ఛ! ఛ! ఎంతపాడుఆలోచన? ముప్పు వందరూపాయలకోసం యింత కెడవపని చేస్తే, రేపు నాగతి...ఊహుం! ఏమైనా నే నాపని చేయలేను.

"ఏమిటండీ! ఆలోచిస్తున్నారు. పంతులుగారూ! మీకేం భయంలేదు. గొడవవొస్తే నేను సర్దుకుంటాను" అన్నాడు కొంచెం అధికార స్వరంతో ఆఫీసరు -

అప్పటికి ఈ లోకంలో పడ్డ పంతులుగారు, కాస్త తేరుకొని ఇలా అన్నాడు: "చూడండి! మీరు మా అంతరికైనా అధికారం వున్నవారు, పెద్దవారు. మేం తప్పుచేసినా దండించవలసినవారు. అటువంటిది మీరు...మీరు..... అనికారం చేతిలో వుండగదా అని యిటువంటి అనీతి పనులు మాచే చేయించడం మీకు సబబు కాదు. నేనీ పనిమాత్రం చేయలేను".అని కుండబద్దలుకొట్టినట్లుగా చెప్పేశాడు. పంతులుగారు.

"ఎవరితో హాట్లాడు తున్నా రో గుర్తుందా" అన్నాడు ఆఫీసరు అధికారం వెలాయిస్తూ.

"ఆ! ఆ!" గుర్తులేకే తన స్వార్థం కోసం ఆఫీసుధనం దుర్వినియోగం చేసి, తప్పుడు లెక్కలు సృష్టించమని నన్ను నాశనం చేయదూస్తున్న అధికారితోటి- ఈ పనిమాత్రం నావల్ల కాదు- మీరు నాకివ్వవలసిన జీతం ఇవ్వనక్కరలేదు. నాకీ ఉద్యోగం అక్కర్లేదు. వస్తా! గుడ్ డై;" అంటూ బయటపడ్డాడు పంతులుగారు.

ఆఫీసరు కళ్ళు తేలేసి బొమ్మలా చూస్తూ ఉండిపోయాడు. తన కెక్కడ గీడు మూడుతుందో వాడివల్లనని లోపల గుండెలు పీచు పీచు మంటున్నా పైకి ఎంతంగానే ఉన్నాడు.

బయటపడ్డ పంతులుగార్కి తానొక సుంచిపని జీవితంలో చేశానుకదా అని తృప్తిపడి గృహాన్ముఖుడయ్యాడు.

కాని ఆయనలో ఇంకా ఆలోచనలం రేకత్తాయి.

రేపు? రేపటిదినం సమస్యగా... ఉద్యోగం పోయింది. మళ్ళీ ప్రయత్నించాలి. ఈ లోపుగా అప్పులాళ్ళకి సర్ది చెప్పుకోవాలి. ఇంటి యజమానికి సంజాయిషీ చెప్పుకోవాలి. ఇంటికి వెళితే పిల్లలు చుట్టూముగి,వాళ్ళుగోలచేస్తాయి- అన్నిటికన్నా ముఖ్యంగా ఉద్యోగం దొరికేవరకూ పొట్ట గడవడం ఎలా?

అబ్బ! ఎన్ని సమస్యలు - క్రితం రెండు గంటలవరకూ తానొక ఉద్యోగి. మరి... ఇప్పుడో నిరుద్యోగి. క్రితం ఉన్న సమస్యలకు తోడు క్రొత్తగా రెండు సమస్యలు చేరాయి- ఒకటి ఉద్యోగం ఎలా సంపాదించడం? రెండు అంతవరకూ పొట్ట గడవడం ఎలా? ఛ్ఛ